క్లుప్తంగా

ఘనంగా శివపార్వతుల కల్యాణం



దాసర్లపల్లి సమీపంలో నిర్వహించిన శివపార్వతుల కల్యాణం

కందుకూరు: మండలంలోని దాసర్లపల్లి పరిధిలోని కుర్మమోని జయేందర్‌ముదిరాజ్ వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం రాత్రి మహాశివరాత్రిని పురస్కరించుకుని శివలింగానికి అభిషేకం, అనంతరం శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. వేద పండితుడు రేవెళ్ల రాజుశర్మ సమక్షంలో కుర్మమోని జయేందర్ దంపతుల ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కె.శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఎం.జయేందర్, మాజీ సర్పంచ్ జయమ్మజంగయ్య, ముదిరాజ్ సంఘం యూత్ అధ్యక్షుడు కొర్వి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

'ధరణి సమస్యల పరిష్కారానికి కృషి'

కందుకూరు: మొత్తం 2531 ధరణి దరఖాస్తులు వచ్చాయి. వాటిల్లో 1822 మొటేషన్, విరాసత్, పీపీబీ, జీపీఓ కాగా టీఎం-33 కింద 709 వచ్చాయి. ఇప్పటి వరకు తన పరిధిలో సుమారు 400వరకు పరిష్కరించినట్లు తహసీల్దార్ గోపాల్ తెలిపారు.

మహిళలు ప్రతిభ చూపాలి

మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్



మహిళలకు సన్మానం చేస్తున్న కమిషనర్

తుక్కుగూడ: మహిళలు అని రంగాల్లో ప్రతిభ చూపాలని మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రామ్ సూచించారు. శనివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మహిళా సిబ్బందికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనభరిచిన మహిళలను గౌరవించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటేశం, ఆర్‌ఓ జంగయ్య, సిబ్బంది మల్లేష్, నాగేష్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉత్సవాలు



నాగమణికి సన్మానం చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల శ్రీ ఓంకారేశ్వరస్వామి ఆలయంలో మహాశివ రాత్రి సందర్భంగా నిర్వహిస్తున్న షోడశ వార్షిక వేడుకలు కొనసాగుతున్నాయి. మూడో రోజు శనివారం ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలతో పాటు, యజ్ఞయాగాలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ అంబోజీ నాగమణి దంపతులకు ఆలయంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బోధ మాధవరెడ్డి, పూజారి చంద్రశేఖర్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

నీరాజన మండపం ప్రారంభం



భజనలో పాల్గొన్న భక్తులు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలో శ్రీనగర్‌లోని శ్రీ ఆదిలక్ష్మి అలివేలు మంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్మించిన నాథ నీరాజన మండపాన్ని శనివారం ధర్మకర్తలు శేషం జగన్నాథాచార్యులు, శ్రీనివాసచార్యులు ప్రారంభించారు. గర్భాలయంలోని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భజనలు, పారాయణాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

రామేశ్వరంలో అఖండ భజన

షాద్‌నగర్: రామేశ్వరంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శ్రీరామలింగేశ్వర స్వామి భజన మండలి అధ్యక్షుడు పసులాది హన్మంత్ రెడ్డి అఖండ భజన నిర్వహించారు.

ఉద్యాన పంటలతో అధిక లాభాలు

- నీటి వసతి ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- సాగులో సరైన మెలకువలు, యాజమాన్య పద్ధతులు పాటించాలి
- కృషి విజ్ఞాన్ కేంద్రం క్రీడా నిపుణుడు జి శ్రీకృష్ణ



కందుకూరు: వేసవి కాలంలో కూరగాయల దిగుబడి తక్కువగా ఉండటంతో దొరకటం కష్టంగా ఉంటుంది. దీంతో ఏ రకం కూరగాయ ధర అయినా కనీసం కిలో రూ.40 నుంచి రూ.60 వరకు పలుకుతుంది. ఉద్యాన పంటల సాగులో మంచి లాభాలు రావాలంటే, వేసవిలో కూరగాయల సాగు చేపట్టాలి. వేసవిలో ఉష్ణోగ్రతలు పెరగడం, వడగాలులు వీయడం, బోరుబావుల్లో నీటి మట్టం తగ్గడం, విద్యుత్ సరఫరాలో అంతరాయం వంటివి ఉత్పత్తిని ప్రభావితం చేస్తాయి. నీటి వసతి ఉన్న రైతులు కూరగాయల సాగుతో అధిక లాభాలు ఆర్జించాలంటే మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలంటున్నారు కృషి విజ్ఞాన్ కేంద్రం క్రీడా నిపుణుడు జి శ్రీకృష్ణ. ఆయన రైతులకు కూరగాయల సాగు గురించి పలు సలహాలు, సూచనలు అందించారు.



పురుగులు, తెగుళ్ల నివారణకు కొనసాగుతున్న మందుల పిచికారీ

పాటించాల్సిన అంశాలు

- వేసవిలో అనువైన రకాలను ఎంచుకోవాలి.
- ఎత్తైన మళ్లలో నారు పెంచుకోవాలి.
- ప్రోట్రేలలో నారు పెంచుకోవాలి.
- ఉత్తరం దిశలో ఆముదం, మొక్కజొన్న పంటను నాటుకోవాలి.
- మల్చింగ్ పద్ధతిలో సాగు చేపట్టాలి.
- డ్రిప్, స్ప్రింక్లర్లతో నీటి తడులు ఇవ్వాలి.
- మధ్యాహ్న సమయంలో పంటలపై నీటిని పిచికారీ చేయాలి.
- పూత వచ్చేందుకు ముందు స్ప్రేచేసి, పూత సమయంలో నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలి.
- సాయంత్రం వేళల్లో పంట కోత చేపట్టాలి.
- యూరియాతో పాటు పొటాష్ కూడా వాడాలి.
- రసాయన ఎరువులతో పాటు సేంద్రియ ఎరువులు వేయాలి.



కూరగాయల పంటలకు ఎరువులు వేస్తున్న కూలీలు

రసం పీల్చే పురుగుల నివారణ..

ఇమిడాక్లోప్రిడ్ మందును విత్తనానికి పట్టించి విత్తన శుద్ధి చేసుకున్న తర్వాతనే విత్తుకోవాలి. పంటపై ఆశిస్తే ఎసిఫేట్ మందు 1.5 గ్రాములు లేదా రిజెంట్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

పూత నిలిచేందుకు చేపట్టాల్సిన జాగ్రత్తలు.....

- ప్లానోఫిక్స్ 3 నుంచి 4 మి.లీ. 10 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- సైకోసెలిన్ 2.5 గ్రాముల మందును లీటరు నీటికి కలిపి స్ప్రేచేయాలి.

అధిక పిందె రావడానికి..

- 2 లేదా నాలుగు ఆకుల దశలో బోరాన్ 1 గ్రాము మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

ఆకుముడత నివారణకు..

- యూరియా 10 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- ముఖ్యంగా కూరగాయలు, ఆకుకూరల సాగులో అధిక దిగుబడిని పొందాలంటే ఎరువుల యాజమాన్యం కీలకం. సెమీ ఆర్గానిక్ పద్ధతిలో రసాయన ఎరువులతో పాటు సేంద్రియ ఎరువులను కూడా వాడినట్లయితే భూసారం పెరిగి మంచి దిగుబడులు వచ్చేందుకు ఆస్కారం ఉంటుంది.



క్యాబేజీ పంట

ఎరువుల యాజమాన్యం

- నీటిలో కరిగే 20- 20- 20, యూరియా విడివిడిగా లీటరుకు పది గ్రామాల చొప్పున కలిపి పిచికారీ చేయాలి.
- మిరపలో పూత, పిందె నిలిచేందుకు ట్రికండ్ 2 మి.లీ. మందును 10 లీటర్ల నీటికి కలిపి స్ప్రే చేయాలి.
- ఎకరాకు 2 నుంచి 3 క్వింటాళ్ల వర్మికంపోస్టు వేసుకోవాలి.

నేడు ఉత్తమ మహిళలకు అవార్డుల ప్రదానం

హుడాకాంప్లెక్స్: స్త్రీ హస్తిన మహిళా మండలి ఆధ్వర్యంలో ఆదివారం లూలూ మాల్‌లో అంగరంగ వైభవంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు ఫౌండర్ చైర్‌పర్సన్ ఎర్రం పూర్ణశాంతి గుప్తా తెలిపారు. శనివారం ఆర్‌కేపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ విభిన్న రంగాల్లో అత్యున్నత సేవలు అందించిన అద్భుత మహిళలకి 'వండర్ ఉమెన్ అవార్డు'లు అతిరథ మహారథుల నడుమ అందజేయనున్నట్లు చెప్పారు.

అవిశ్వాస తీర్మానానికి హాజరుకావొద్దు

కాంగ్రెస్ కార్పొరేటర్లకు డీసీసీ చల్లా నర్సింహారెడ్డి ఆదేశం

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానానికి కాంగ్రెస్ కార్పొరేటర్లు హాజరు కావొద్దని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి శనివారం ఒక ప్రకటనలో ఆదేశాలు జారీ చేశారు. ఈ తీర్మానం ప్రతిపక్ష బీజేపీ-బీఆర్ఎస్‌ల మధ్య బలనిరూపణ అంశమని పేర్కొన్నారు. కావున కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు కార్పొరేటర్లు, ఇతర గుర్తులపై గెలిచి ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్లు ఎవ్వరూ పాల్గొనకూడదని స్పష్టం చేశారు. ఎవరైనా అవిశ్వాసంలో పాల్గొంటే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని చల్లా నర్సింహారెడ్డి హెచ్చరించారు.

రాజరాజేశ్వర ఆలయంలో పూజలు



శివగంగ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న తహసీల్దార్ విజయలక్ష్మి, ఉప తహసీల్దార్ నవత



రాజరాజేశ్వర ఆలయంలో బ్రహ్మోత్సవాలకు హాజరైన భక్తులు

- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- హాజరైన భక్తులు

మహేశ్వరం: శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో మూడో రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం మంగళ గౌరీశ్వరుడికి అభిషేకం, హారతీ, కుంకుమార్చన, మంత్ర పుష్పం, పుష్పాలంకరణ, మంగళహారతి, తీర్థ ప్రసాదములు పలు పూజలు నిర్వహించారు. శుక్రవారం రాత్రి ఆలయ ఆవరణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జబర్దస్త్ ఫేం వినోదిని, రాజమౌళి, భిక్షు యాదవ్, సునామి సుధాకర్, సింగర్ నిర్మల స్కిట్లు, డైలాగ్స్, సాంగ్స్ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. భజనలు, డ్యాన్స్, భక్తి గీతాలు ఆలపించి భక్తులను ఆకట్టుకున్నారు. భక్తులు రాత్రి జాగరణ చేశారు. వారికి ఎలాంటి ఇబ్బందులు తలేత్తకుండా ఆలయ చైర్మన్ అల్లె కుమార్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు మోదిని రాకేశ్, అల్లె రాకేశ్, స్వర్ణగంటి కన్నయ్య, కటికల జగన్ ముదిరాజ్, ఏపూరి సాయిలు, కనగట్ల శ్రీశైలం, ఈఓ మురళి కృష్ణ పూజారులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలో... తూళ్ల వీరేందర్ గౌడ్

శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం మధ్యాహ్నం బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఆలయ చైర్మన్, డైరెక్టర్లు వీరేందర్ గౌడ్‌ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్, పలువురు పాల్గొన్నారు.

తహసీల్దార్ విజయలక్ష్మి..

శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో తహసీల్దార్ విజయలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ నవత, ఆర్ఐ శ్వేత, జూనియర్ అసిస్టెంట్ కల్పన గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్, డైరెక్టర్లు తహసీల్దార్‌ను ఘనంగా సన్మానించారు.

ఘట్టుపల్లి వీరాంజనేయ స్వామి ఆలయంలో..

మండల పరిధిలోని ఘట్టుపల్లి వీరాంజనేయ స్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివారికి అభిషేకం, హారతి, కుంకుమార్చన, మంత్ర పుష్పం, పుష్పాలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీలు కొరుపోలు రఘుమారెడ్డి, కొరుపోలు ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి శివకుమార్, మాజీ సర్పంచ్ కొరుపోలు అనితారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ రాకేష్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, ఆలయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది వీరేశం తదితరులు పాల్గొన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాల్లో దృశ్యం

నకిలీ హిజ్రాల వీరంగం

పహాడీషరీఫ్: బాలాపూర్ పోలీస్‌స్టేషన్‌లో నకిలీ హిజ్రాలు పెట్రేగిపోయారు. అడిగినంత డబ్బులు ఇవ్వలేదని ఓ వ్యక్తిని రక్తమోడేలా చితకబాదారు. ఇది గమనించిన స్థానికులు పట్టుకునే లోపు పరారయ్యేందుకు యత్నించగా, ఇద్దరు పట్టుబడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. రమేష్ అనే వ్యక్తి శనివారం రాత్రి విధులు ముగించుకొని బాలాజీనగర్‌కు ఆటోలో వెళ్తున్నాడు. ఈ క్రమంలో రోడ్డుపై హిజ్రాల ఆగడాలను చూసి ఇదే ంటని అతను ప్రశ్నించాడు. దీంతో రెచ్చిపోయిన హిజ్రాలు.. రమేష్ పై దాడికి దిగారు. రక్తం వచ్చేలా విచక్షణా రహితంగా కొట్టారు. ఇది గమనించిన స్థానికులు కొందరు.. వారిని పట్టుకునేందుకు యత్నించగా పరారయ్యారు. పట్టుబడిన ఇద్దరిని పోలీసులకు అప్పగించారు. గాయాల పాలైన వ్యక్తిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

ప్రతిభను వెలికి తీసేందుకే టోర్నమెంట్

చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి



వాలీబాల్ పోటీ ప్రారంభిస్తున్న సీఐ లక్ష్మారెడ్డి, ఎస్ఐ ప్రదీప్‌కుమార్

చేవెళ్ల: ప్రతిభను వెలికి తీసేందుకే టోర్నమెంట్‌లు దోహదపడుతాయని సీఐ లక్ష్మారెడ్డి, ఎస్ఐ ప్రదీప్ కుమార్‌లు పేర్కొన్నారు. దామరగిద్ద గ్రామంలో శనివారం బోడ అనిల్‌కుమార్ స్మారకార్థం జిల్లాస్థాయి, ఓపెన్ టూ ఆల్ వాలీబాల్ టోర్నమెంట్‌ను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర ధారుడ్యానికి దోహదం చేస్తాయని చెప్పారు. యువత ఖాళీగా ఉండకుండా వారికి నచ్చిన ఏదైన క్రీడాశంలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు డి వెంకట్‌రెడ్డి, గోనే ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకటరంగారెడ్డి, మాజీ సర్పంచులు ఆర్ మధుసూదన్‌గుప్తా, ఎం వెంకటేశంగుప్తా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చీలం ప్రతాప్‌రెడ్డి, సమతా సైనిక్‌దళ్ జిల్లా అధ్యక్షుడు ఎం. రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ముస్తాబు

- రేపటి నుంచి మన్నాన్‌పల్లి ఎల్లమ్మ ఉత్సవాలు
- 14వరకు కొనసాగనున్న ప్రత్యేక కార్యక్రమాలు



కొలువుదీరిన అమ్మవారు

మహేశ్వరం: మండల పరిధిలోని మన్నాన్‌పల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీరేణుకా ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. 11న ప్రారంభమయ్యే సంబరాలు 14వరకు కొనసాగుతాయి. ఈ నేపథ్యంలో అమ్మవారి ఆలయానికి అందమైన రంగులు వేశారు. విద్యుత్ దీపాలతో అలంకరించి సుందరంగా ముస్తాబు చేశారు. ప్రతీ రెండేళ్లకు ఒకసారి ఫిబ్రవరి లేదా మార్చి నెలలో నిర్వహించే జాతర ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ ఏదాది సంబరాలను మరింత వైభవంగా నిర్వహిస్తామని ఆలయ కమిటీ ట్రస్టీ, చైర్మన్ మర్యాద మురళీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

కార్యక్రమాలు..

- 11న సాయంత్రం 4:30 నిమిషాల నుంచి ఒగ్గువారిచే అమ్మవారికి మైలలు, గంగ తెప్ప కార్యక్రమం నిర్వహిస్తారు.
- 12న ఉయదం 8:05 నిమిషాల నుంచి అమ్మవారికి అభిషేకం, హారతి, కుంకుమార్చన, మంత్ర పుష్పం, పుష్పాలంకరణ, యజ్ఞంతో పాటు పలు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు.
- ఉదయం 11:30 నిమిషాలకు తదియ రేవతి నక్షత్రయుక్త శ్రీరేణుక అమ్మవారి కల్యాణం.
- 13న ఉదయం 8:05 నిమిషాల నుంచి అభిషేకం, ఒగ్గు కథ, భక్తి గీతాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు.
- 14న ఉదయం 8:05 నిమిషాల నుంచి అమ్మవారికి అభిషేకం, పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు.
- సాయంత్రం 5 గంటలకు గ్రామం నుంచి ఆలయం వరకు బోనాల ఊరేగింపు.



మన్నాన్‌పల్లిలో ఉత్సవాలకు ముస్తాబైన ఎల్లమ్మ ఆలయం

సేవాగుణాన్ని అలవర్చుకోవాలి

వాసవిక్లబ్ రీజియన్ చైర్మన్ బాల రాజేశ్

షాద్‌నగర్ రూరల్: ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలని వాసవిక్లబ్ రీజియన్ చైర్మన్ బాల రాజేశ్ పేర్కొన్నారు. శనివారం రామేశ్వరంలో వాసవి, వనితా క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నాదానం చేశారు. ఈ సందర్భంగా బాల రాజేశ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సేవాదృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. సమాజాభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ అధ్యక్షుడు గుడిపల్లివెంకటరమణ, వనితాక్లబ్ అధ్యక్షురాలు కొండ రమ, కార్యదర్శులు సురేశ్‌కుమార్, కల్వ పుష్పాంజలి, కోశాధికారులు కల్వ మాణిక్యం, పాపిశెట్టి స్వప్న, డిస్ట్రిక్ గవర్నర్ నర్సింహ్మగుప్తా, సెక్రటరీ వాడకట్టు విజయకుమార్, పాలాది వెంకటరమణ, యంసాని శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీగా 'చల్లానే' గెలిపించాలి

కేశంపేట: మహబూబ్‌నగర్ ఎంపీగా కాంగ్రెస్ ప్రకటించిన చల్లా వంశీచందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల అధ్యక్షుడు గూడ వీరేష్ అన్నారు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో కార్యకర్తలతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, గిరి యాదవ్, యూత్ మండల అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

పాపిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి



స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మంచాల: కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వేదిరె పాపిరెడ్డి ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆరుట్ల గ్రామ చౌరస్తాలో నిర్వహించిన వేదిరె పాపిరెడ్డి 19వ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని బలమైన శక్తిగా తయారు చేయడానికి పాపిరెడ్డి చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని తెలిపారు. అనంతరం వృద్ధులు, మహిళలు, దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుంకరి పాండరినాథ్‌గౌడ్, హన్మంత్ రెడ్డి, వెంకటేశ్, కావలి బుగ్గరాములు, కృష్ణ, సుధాకర్, చంద్రయ్య, మోహన్‌నాయక్, జంగయ్య గౌడ్, రాజు, సురేశ్, లక్ష్మణ్, భాషా, రమేశ్, రమణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కావలి శ్రీనివాస్, ఎడ్మా నరేందర్‌రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించండి

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసిన కాలనీవాసులు



ఎమ్మెల్యేకు సమస్యలు వివరిస్తున్న కాలనీవాసులు

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి ఇంజాపూర్‌లోని 24వ వార్డు మైత్రీ మీడోస్, శ్రీరంగపురం కాలనీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం కాలనీవాసులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. మైత్రీ మీడోస్ కాలనీలో రోడ్డు, శ్రీరంగాపురం కాలనీలో డ్రైనేజీ, ఔట్‌లెట్, రోడ్డు సమస్య గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అదే విధంగా మున్సిపల్ కార్మికులు వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపినట్లు వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్లపల్లి ధన్‌రాజ్‌గౌడ్, బొక్క వంశీధర్ రెడ్డి పాల్గొన్నారు.